online news portal
ధాత్రి
www.dhaatri.in
online news portal friday 18.08.2023

# జగన్ హయాంలో రాష్ట్రం దోపిడీ



భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అమలాపురంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రాన్ని నిలువునా దోపిడీ చేస్తున్నాడని ధ్వజమెత్తారు. రోడ్ షోంలో ఆయన ఏం మాట్లాడారంటే..

## అమలాపురంలో భవిష్యత్ కు గ్యారంటీ రోడ్ షో నిర్వహించిన చంద్రబాబు జగన్ ను సాగనంపాలని పిలుపు

మూడు రోజులుగా కోనసీమ ప్రాంతంలో పర్యటిస్తున్నా..అమలాపురం అభివృద్ధి జరిగింది అంటే బాలయోగి హయాంలోనే...

యానాం ఎదుర్లంక బ్రిడ్జి, రైల్వే లైన్లు, ప్రభుత్వ భవనాలు అన్నీ బాలయోగి ఉన్నప్పుడే వచ్చాయి..పచ్చటి కోనసీమలో వైసీపీ నేడు రాజకీయ చిచ్చు పెట్టింది. కోనసీమలో అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టారు. చివరికి ఇక్కడ ఇంటర్ నెట్ సేవలు కూడా నిలిపివేశారు. అలాంటి పరిస్థితి కారణం అయ్యింది ఈ ప్రభుత్వం ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే దళిత మంత్రికి సిఎం దగ్గర కనీస మర్యాద లేదు. దళితుడైన బాలయోగిని మనం లోక్ సభ స్పీకర్ ను చేశాం. నాలుగేళ్లుగా రాష్ట్రంలో జగన్ చీకటి పాలన. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే నేను ఒక్క విమర్శ చేయను. కానీ అలా లేదు. అందరి జీవితాలు నాశనం చేశారు. నిత్యవసర వస్తువలు ధరలతో మహిళలు ఇల్లు గడపలేకపోతున్నారు.కరెంట్ చార్జీలు 8 సార్లు పెంచారు. మన హయాంలో కరెంట్ చార్జీలుపెంచలేదు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్ చార్జీలు తగ్గిస్తాం.కరెంట్ సరఫరా కూడా సక్రమంగా ఉండడం లేదు. 200 వచ్చే కరెంట్ బిల్లు 1000 అయ్యింది. వెయ్యి వచ్చే బిల్లు నాలుగు వేలు 5 వేలు అయ్యింది. దీనికి కారణం ఎవరు.ఒక అవినీతి ముఖ్యమంత్రి వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. టీడీపీ వచ్చిన తరువాత కరెంట్ చార్జీలు తగ్గిస్తాం. జగన్ అమలాపురం వచ్చి చూడాలి. ప్రభుత్వ పనితీరుపై స్పందన తెలుస్తుంది.మద్య నిషేదం అని చెప్పిన జగన్....అధికారంలోకి వచ్చి రేట్లు పెంచాడు.మగవారిని తాగించి ఇంటి ఆదాయం అంతా లాగేస్తున్నాడుమద్యం పేరులో ప్రజల రక్తం తాగే జలగ జగన్ మోహన్ రెడ్డిమద్యం షాపుల్లో ఎందుకు గూగుల్ పే ద్వారా చెల్లింపులు తీసుకోవడం లేదు. అమ్మకాలు చేసిన డబ్బు అంతా ఎక్కడికి పోతుంది.ఈ సైకో సిఎంకు మీ బలహీనత అర్థం అయ్యింది. అందుకే దోచుకుంటున్నాడు.ఇంటిపన్ను పెంచాడు...కొత్తగా చెత్త పన్ను తెచ్చాడు. నాడుమనం సిమెంట్ రోడ్లు వేశా...వీధి దీపాలు పెట్టాం. ఇప్పుడు కనీసం రోడ్ల గోతుల రిపేర్లు కూడా చేయడం లేదుజ వ్యవస్థలను నాశనం చేసిన జగన్...5 ఏళ్ల నుంచి రోడ్లు కూడా వేయలేకపో తున్నాడు. నిద్ర లేవగానే ఎన్టీర్ బొమ్మ చూస్తే స్ఫూర్తి వస్తుంది. జగన్ బొమ్మ చూస్తే ఏమి వస్తుంది.జగన్ ఇప్పుడు నా ఎస్ సిలు, నా బిసిలు అంటున్నాడు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసే జగన్ మళ్లీ నా ఎస్సిలు అంటున్నాడుతల్లి చెల్లికి న్యాయం చేయని జగన్ ప్రజలకు న్యాయం చేస్తాడా అని ప్రశ్నించారు.

## జగన్ ఓ క్యాన్సర్ గడ్డ

బాబాయిని చంపేసిన జగన్ మీ బిడ్డ కాదు....క్యాన్సర్ గడ్డజజక్యాన్సర్ గడ్డను చిత్తు చిత్తుగా ఓడించాలి. ఏమారకుండా రాష్ట్రం నుంచి పంపించాలి.జగన్ పాలనలో ఉద్యోగాలు లేవు. జాబ్ క్యాలెండర్ లేదు. మళ్లీ జాబు రావాలి అంటే బాబు రావాలి అంటున్నాడు. అదీ మన సత్తా. అదీ మన బ్రాండు .. మన సైన్యం యువత...వారి భవిష్యత్ కు నాదీ గ్యారెంటీ.. నాడు ప్రత్యేక హెూదా కోసం జగన్ నంగి నంగి మాటలు చెప్పాడు 25 మంది ఎంపిలు వస్తే అందరికీ ఉద్యోగాలు అన్నాడు. ప్రత్యేక హెూదా తెచ్చాడా...విభజన హామీల కోసం ప్రయత్నం చేశాడా.. డిల్లీలో ఒక్కసారి అయినా వైసీపీఎంపిలు రాష్ట్రం గురించి మాట్లాడారా.. ఇవన్నీ ప్రశ్నిస్తే మనపై కేసులు పెడుతున్నాడు. చివరికి నా పై కూడా హత్యా యత్నం కేసు పెట్టారు..అమలాపురంలో ఒక్క అభివృద్ధి పని జరిగిందా....ఈ ప్రాంతంలో ఏ కొబ్బరి రైతు అయినా అనందంగా ఉన్నాడా ..జామకాయ 10 రూపాయలు... కొబ్బరి కాయ 4 రూపాయాలకు కొంటున్నారు. ఇలా అయితే రైతు ఎలా బతుక



ుతాడు..టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కొబ్బరి రైతాంగాన్ని ఆదుకుంటా..ఆక్వా రైతులు ఇప్పుడు వెంటిలేటర్ ఉన్నారు. జగన్ యూనిట్ విద్యుత్ 1.50 రూపాయలకు ఇస్తానన్నాడు. కానీ ఆక్వా జోన్ నాన్ ఆక్వా జోన్ అని ఆ హామీని ఎగ్గొట్టాడు. యూనిట్ 4.50 రూపాయలు చేశాడు. ఫీడ్ ధరలు పెరిగాయి. మార్కెట్ సెస్ పెరిగింది. నీటి పన్ను కూడా పెంచి ఆక్వాను నాశనం చేశా డు.. తెలుగుదేశం వచ్చిన తరవాత మళ్లీ ఆక్వా రైతులను ఆదుకుంటామని చంద్రనబాబు హామీ ఇచ్చారు.



దేవినేని అవినాష్ కుటుంబసభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి

# దేవినేని ఇంటికి జగన్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం విజయవాడ ఈస్ట్ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త దేవినేని అవినాష్ ఇంటికి వెళ్ళారు. విజయవాడలో హయత్ ప్లేస్ హెూటల్ను ప్రారంభించిన అనంతరం దేవినేని ఆహ్వానం మేరకు ఆయన జంటికి వెళ్ళి కుటుంబసభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో పాటు కుటుంబ సభ్యు లందరినీ పేరుపేరునా పలకరించి వారితో ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా జగన్ కు కుటుంబసభ్యులతో పాటు స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయల్దేరి తాడేపల్లి నివాసానికి చేరుకున్నారు.



సీఎంకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న దేవినేని అవినాష్ కుటుంబసభ్యులు

# విజయవాడలో హయత్ ప్లేస్ హెూటల్

## ప్రారంభించిన సీఎం జగన్



హెూటల్ హయత్ ను ప్రారంభిస్తున్న సీఎం జగన్, పక్కన టూరిజం శాఖ మంత్రి రోజా తదితరులు

ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో హయత్ ప్లేస్ హెూటల్ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హయత్ ఛైర్మన్ వీరస్వామి, హయత్ ఇంటర్నేషనల్ ఏరియా ప్రెసిడెంట్ శ్రీకాంత్, మేనేజింగ్ డైరెక్టర్ సాయికార్తీక్ను అభినందించారు. విజయవాడలోనే కాకుండా ఆంధ్రరాష్ట్రమంతా ఇలాంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్, ప్రముఖ హెూటల్స్ వచ్చి... ఆంధ్రరాష్ట్రం కూడా గ్లోబల్ ఫ్లాట్ఫాంమీద, ప్రపంచ పర్యాటక మ్యాప్లో ఒక ప్రత్యేకమైన స్థానం పొందాలని ఈ సందర్భంగా జగన్ ఆకాంక్షించారు. మంచి టూరిజం పాలసీని తీసుకువచ్చాం. మంచి టూరిజం పాలసీని తీసుకునిరావడమే కాకుండా మంచి చైన్ హెూటల్స్ను కూడా ప్రభుత్వం తరపున ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఒబెరాయ్తో మొదలుకుని ఇవాళ ప్రారంభం చేసుకుంటున్న హయత్ వరకు దాదాపు 11 పెద్ద బ్రాండ్లకు సంబంధించిన సంస్థలన్నింటినీ ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ను ప్రపంచ పర్యాటక మ్యాప్లో పెట్టేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. హయత్ ప్లేస్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న హెూంశాఖమంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, హెూటల్ హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్ వీరా స్వామి, ఉన్నతాధికారులు, పలువులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

online news portal
# ధాత్రి
www.dhaatri.in
online news portal friday 18.08.2023

## ప్రవాసాంధ్రులు.. తామరాకులపై నీటి బొట్టులా ఉండాలి




అమెరికాలో ప్రవాసాంధ్రులతో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

### మిషిగన్ రేషన్ (అమెరికా) ఎన్నికల్లో ఆచార్య యార్లగడ్డ ప్రచారం




అమెరికాకు వలస వచ్చి ఈ దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రవాసాంధ్రులు తమ భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్థానిక రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, పద్మ భూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కోరారు. మిషిగన్ రాష్ట్రంలోని నోవై నగర కార్పోరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కృష్ణా జిల్లాకు చెందిన ప్రవాసాంధ్రుడు పెద్దిబోయిన జోగేశ్వరరావు తన ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం అక్కడ స్థానికంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నోవై ప్రస్తుత, మాజీ మేయర్లతో కలిసి పాల్గొన్న యార్లగడ్డ జోగేశ్వరరావుకు తమ మద్దతును తెలిపారు.

అమెరికాలో ఎదిగి, ఇక్కడ కుటుంబాన్ని, స్నేహితులను, ఉద్యోగాలను ఏర్పాటు చేసుకుని, అమెరికా పౌరసత్వం కలిగిన ప్రవాస భారతీయులు మాతృదేశ రాజకీయాల పట్ల తామరాకు మీద నీటి బిందువులుగా వ్యవహరించాలని యార్లగడ్డ సూచించారు. స్థానిక రాజకీయాల్లో, సేవా కార్యక్రమాల్లో సొంతింటిలో శుభకార్యం మాదిరి ముందు వరుసలో నిలబడే ధైర్యం చేయాలని కోరారు. తాను ప్రపంచవ్యాప్తంగా ఏ దేశానికి వెళ్లినా తన మిత్రులకు, స్నేహితులకు, శిష్యులకు స్థానికంగా మనల్ని మనం బలోపేతం చేసుకునేందుకు ఉన్న వనరులను గుర్తించి సద్వినియోగం చేసుకునేలా కృషి చేసేలా ప్రోత్సహించినట్లు గుర్తుచేశారు. జోగేశ్వరరావుకు నోవైలో భారతీయులతో సత్సంబంధాలు బలంగా ఉన్నాయని, ఆయన విజయం సాధించాలని లక్ష్మీప్రసాద్ ఆకాంక్షించారు. అమెరికాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి అభ్యర్థి తమ ప్రచార ఖర్చుల నిమిత్తం నిధుల సేకరణ నిర్వహిస్తారు. ఈ క్రమంలో జోగేశ్వరరావు ఎన్నికల ఖర్చుల నిమిత్తం యార్లగడ్డ కుటుంబీకులు 3375 డాలర్లు విరాళంగా అందజేశారు.

# బాల్య వివాహాలు చేస్తే ప్రభుత్వ పథకాలు అందవు

## విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ ఆదేశాలు



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్జవహర్ రెడ్డి

**బాల్య వివాహాల నియంత్రణలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**బాల్య వివాహాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**


అమరావతి : రాష్ట్రంలో 18 ఏళ్ల లోపు బాల,బాలికలెవరికీ బాల్య వివాహాలు జరపకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవ సరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి స్పష్టం చేశారు.అదే విధంగా ఎక్కెడైనా బాల్య వివాహాలు జరిపినా జరిపేందుకు ప్రయత్నించినా అలాంటి కుటుంబాలకు ప్రభుత్వ ప్రథకాలు ఏమీ వర్తించవనే అవగాహన ప్రజల్లో మరీ ముఖ్యంగా తల్లిదండ్రుల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో బాల్య వివాహాల నియంత్రణకు చేపట్టనున్న ప్రచార కార్యక్రమానికి సంబంధించి ఇంటర్ డిపార్టుమెంటల్ స్ట్రాటజీపై వివిధ శాఖల అధికారులతో సిఎస్.జవహర్ రెడ్డి సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాల నియంత్రణకు సంబంధించి ఎపి ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజెస్ రూల్స్-2012 మరియు 2023కు సంబంధించిన నియమ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమం, సెర్ప్, విద్యా,వైద్య ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈనూతన నిబంధనల ప్రకారం వివిధ స్థాయిల్లో చైల్డ్ మ్యారే జెస్ ప్రొహిబిషన్ అధికారులను (సిఎంపిఓలు)నియమించి వారికి కచ్చితమైన విధులు అధికారాలను ఇవ్వడం జరుగుతుందని వాటిని వారు ఖచ్చితంగా అమలు చేస్తూ వారి పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా నియంత్రించాలని స్పష్టం చేశారు.బాల్య వివాహాలను నియంత్రించుటలో విఫలమైతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్.జవహర్ రెడ్డి స్పష్టం చేశారు.

గ్రామ,వార్డు సచివాలయాల స్థాయిలో సర్పంచ్ లేదా వార్డు కౌన్సిలర్ అధ్యక్షతన బాల్య వివహాల నియంత్రణ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి వాటిలో వార్డు సెక్రటరీ,విలేజ్, వార్డు రెవెన్యూ అధికారి,ఎఎన్ఎం,మహిళా పోలీస్,స్వయం సహాయక సంఘం సభ్యురాలు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు లేదా ప్రధానోపాధ్యాయుడు, స్థానిక ఎన్జిఓలను దీనిలో సభ్యులుగా పెట్టి బాల్య వివా హాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్య లు తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు. నేడు గ్రామ స్థాయిలో ప్రభుత్వ సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని ఏగ్రామంలో నైనా బాల్య వివాహం జరిగితే సంబం ధిత గ్రామ,వార్డు సెక్రటరీలను బాధ్యుల ను చేసి వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన గల కమిటీ తరచూ సమావేశమై బాల్య వివాహాలన నియంత్రణ చట్టం అమలు అందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించాలని సిఎస్ ఆదేశించారు.

వివిధ చర్చిలు,మషీదుల్లో ప్రస్తుతం లైసెన్సు కలిగిన పాస్టర్లు,ఖాజీల ఆధ్వర్యంలో వివాహాలు జరుగుతున్నాయని అలాంటి ప్రార్ధనా మందిరాల్లో బాల్య వివాహాలు జరగకుండా వారికి తగిన ఆదేశాలు జారీ చేయాలని సిఎస్. జవహర్ రెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా వివిధ దేవాలయాల్లో వివాహాలు జరిపే పురోహితులు, ఆయా దేవాలయాల ఇఓలు,కళ్యాణ మండపాల ఇన్చార్జులకు బాల్య వివహాలు జరకుండా తగు సర్కులర్ ఆదేశాలు జారీ చేయాలని దేవాదాయశాఖ కమీషనర్ ను సిఎస్ ఆదేశించారు. బాల్య వివాహాల నియంత్రణకురాష్ట్ర,జిల్లా,మండల,గ్రావ ం స్థాయిల్లో కృషి చేస్తున్న వివిధ స్వచ్ఛంధ సంస్థలను కూడా ఆయా స్థాయిలో పూర్తిగా భాగస్వాములను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న కంప్సురీ వివాహ రిజిస్ట్రేషన్ గడువును 60 రోజుల నుండి ఆరు మాసాలకు పెంచేలా ఆ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

బాల్య వివాహాలు జరుగు తున్న లేదా జరిగేందుకు అవకాశాలు ఉన్నప్రాంతాలు, వర్గాలను విశ్లేషించి అందుకు గల కారణాలను తెల్సుకుని వాటిపై ప్రత్యేక దృష్టి సారిం చి వారిలో అవగాహన పెంపొందిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకావాల్సి ఉందని సిఎస్ జవహర్ రెడి చెప్పారు. ఇందుకు విద్యా, వైద్య,సెర్ప్,మహిళా సంక్షేమ శాఖలు తగిన కార్యారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయ లక్ష్మి, స్త్రీశిశు సంక్షేమశాఖ కమీషనర్ జానకి,విద్యాశాఖ కమీషనర్ సురేశ్ కుమార్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్య నారాయణ,హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ ఐజి రామకృష్ణ, న్యాయశాఖ అదనపు కార్యదర్శి వి. సునీత,బిసి సంక్షేమశాఖ డైరెక్టర్ అర్జున రావు, గ్రామ వార్డు సచివాలయాల అధికారి భావన, సమాచారశాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత తదితర అధికారులు పాల్గొన్నారు.

## గవర్నరు కోటాలో నియమితులైన ఇద్దరు ఎంఎల్సీల ప్రమాణ స్వీకారం



సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కర్రి పద్మ శ్రీ, డా.కుంభా రవిబాబు

అమరావతి, ఆగస్టు 18: గవర్నరు కోటాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలికి సభ్యులుగా నియమితులైన కర్రి పద్మ శ్రీ, డాక్టర్ కుంభా రవిబాబులు ఎంఎల్సిలుగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేను రాజు వీరితో ప్రమాణం చేయించారు. శాసన మండలి నియమ నిబంధనలు తెలిపే పుస్తకాలతో కూడిన కిట్లను వారికి అందించారు.

ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, మాజీ మంత్రి కురసాల కన్న బాబు, పాలకొండ శాసన సభ్యురాలు విశ్వస రాయి కళావతి తదితరులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఎల్సిలను దుశ్శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలతో అభినందించారు.

## కార్మికుల జీవితాలతో గంగవరం పోర్టు యాజమాన్యం చెలగాటం



**-కార్మికులకు అన్నివిధాల అండగా బిఆర్ఎస్**
**-బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తోట**

గంగవరం పోర్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించకుండా పోర్టు యాజమాన్యం వారి జీవితాలతో చెలగాటమాడుతొందని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు . అదాని గంగవరం పోర్టులో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం అక్రమంగా తొలగించడం అన్యాయమని తోట మండిపడ్డారు. కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు.గంగవరం పోర్టు నిర్మాణంతో వేటకు దూరమైన మత్స్యకారుల కుటుంబాలు ఇప్పటికే రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులో కార్మిక చట్టలను అమలు చేయాలని ప్రశ్నించిన 29 మంది కార్మికులను లక్ష్యంగా చేసుకొని యాజమాన్యం వారిని ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయమన్నారు. కార్మి క చట్టాలకు వ్యతిరేకంగా పోర్టు యాజమాన్యం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. విధుల నుండి తొలగించబడిన 29 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవడంతో పాటు, పోర్టులో కార్మిక చట్టాలు అమలు చేసి,కార్మికులకు రూ36 వేలు వేతనం పోర్టు యాజమాన్యం చెల్లించేలా జగన్ సర్కార్ చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కార్మికుల తొమ్మిది న్యాయమైన డిమాండ్లు నెరవేరేలా యాజమాన్యంపై ప్రభుత్వం వత్తిడి తీసుకురావాలన్నారు.